1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152



Good for Health

Best for Readers

THE POWER OF RK PEN



సంపుటి : 3 సంచిక : 68 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 11 మార్చి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 68 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Wednesday 11 February 2026 PAGES : 8 PRICE : 3/-


## జనసేన రాష్ట్రస్థాయి వేడుకల్లో మార్పులు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)**
జనసేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ నెల 14న పిఠాపురంలో తలపెట్టిన కార్యక్రమంలో మార్పులు చేసినట్లు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా రాష్ట్రస్థాయి వేడుకల్ని రద్దు చేశారు. ఆవిర్భావ దినోత్సవాన్ని ఎక్కడికక్కడ నిర్వహించుకోవాలని మిగతా 2లో

## అది ఫేక్ ప్రచారం... వాటిని నమ్మొద్దు



**దేవాలయాల విధ్వంసంపై వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోందన్న మంత్రి లోకేశ్**
**ఆగమ సలహాదారుల ప్రకారమే పాత ఆలయాన్ని తొలగించామని వెల్లడి**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)**
వైసీపీ నాయకత్వంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆలయాలపై మిగతా 2లో

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఇకపై నాలుగు కేటగిరీలుగా గ్రామ పంచాయతీలు

**ఏపీలో గ్రామ పంచాయతీల పునర్వర్గీకరణకు ప్రభుత్వ ఆమోదం**
**మూడు నుంచి నాలుగుకు పెరిగిన పంచాయతీల కేటగిరీలు**




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)**
ఏపీలో గ్రామ పంచాయతీల స్వరూపాన్ని మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీల పునర్వర్గీకరణకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు మూడు రకాలుగా ఉన్న పంచాయతీలను, ఇకపై జనాభా, వార్షిక ఆదాయం ఆధారంగా నాలుగు కేటగిరీలుగా విభజించింది. ఇందులో భాగంగా పట్టణ లక్షణాలు సంతరించుకుంటున్న పెద్ద గ్రామాలను గుర్తిస్తూ కొత్తగా 'రూర్బన్' (రూరల్ ం అర్బన్) పంచాయతీ కేటగిరీని ప్రవేశపెట్టింది.గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన పరిపాలన, పౌర సేవలు అందించడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు రూపొందించిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ కొత్త వర్గీకరణ ప్రకారం రూర్బన్ పంచాయతీలలో పట్టణాలకు దీటుగా మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు.

**కొత్తగా నాలుగు కేటగిరీలు.. వివరాలు:**
రూర్బన్ పంచాయతీ: 10 వేలకు పైగా జనాభా, రూ.కోటి కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉండాలి. గిరిజన ప్రాంతాల్లో అయితే 5 వేలకు పైగా జనాభా ఉంటే సరిపోతుంది. మిగతా 2లో

## భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా జగన్ పాలన సాగించాడు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)**
గత ఐదేళ్ల జగన్ పాలనంతా సొంత కంపెనీలకు లబ్ధి చేకూర్చడం



కోసమే సాగిందని, ముఖ్యంగా భారతి సిమెంట్ వ్యాపారాన్ని విస్తరించడమే లక్ష్యంగా పనిచేశారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో విమర్శించారు. సిమెంట్ ధరను కృత్రిమంగా పెంచి ప్రజాధనాన్ని తన కంపెనీకి మళ్లించారని, అదే సమయంలో తన మీడియా సంస్థ అయిన సాక్షికి వందల కోట్ల రూపాయల ప్రకటనలు ఇచ్చుకున్నారని ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

**భారతి సిమెంట్‌కు రూ.165 కోట్ల లబ్ధి**
జగన్ తన అధికారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేశారని పార్థసారథి ధ్వజమెత్తారు. "రాష్ట్రానికి ఆదాయం మిగతా 2లో

# సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలి




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)**
తెలుగు వైభవం చాటేలా అమరావతి అభివృద్ధి జరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్నారు. క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశం జరిగింది. భూ కేటాయింపులు సహా వివిధ ప్రతిపాదనలకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు.పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపాలన్నారు. మరోవైపు సీబీఎస్ఈ కార్యాలయ నిర్మాణానికి 80 సెంట్ల భూమి కేటాయింపునకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు, పంచాయతీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్‌డీకి 5 ఎకరాల భూ కేటాయింపునకు అనుమతిచ్చింది. సచివాలయం, హెచ్‌వోడీ టవర్ల పనులకు రూ.2,316 కోట్లకు పాలనా అనుమతులిచ్చింది. రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది.

## 13న రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 11)**
రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం-కిసాన్ (గ్రావీ ఖఱఅయిఅ) నిధులు మార్చి 13న విడుదల కానున్నాయి. ఈ పథకం కింద 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేలు చొప్పున జమ కానున్నాయి. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. పీఎం-కిసాన్ పథకాన్ని 2019లో మోదీ సర్కారు ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2వేలు చొప్పున మొత్తం రూ.6వేలు రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. ఈ దఫా మొత్తం రూ.19 వేల కోట్ల నిధులను విడుదల చేయనున్నారు.

## వ్యూహాల్లో మేటి.. సైన్యంతో మైత్రి



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 11)**
ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టనున్న మొజ్తాబా ఖమేనీ.. వ్యూహరచనలో మేటి. ముఖ్యంగా తెరవెనుక మంత్రాంగాలు నడపడంలో నేర్పరి. తన తండ్రి ఆయతుల్లా అలీ ఖమేనీ సుప్రీం నేతగా ఉన్నప్పుడు మొజ్తాబా చాపకింద నీరులా తన ప్రాబల్యాన్ని విస్తరింపజేసుకున్నారు. ఇప్పుడు తెరముందుకు వచ్చి దేశాన్ని పాలించేందుకు సిద్ధమవుతున్నారు. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)తో, సైన్యంతో బలమైన సంబంధాలను కలిగి ఉండటం పరిపాలనలో ఆయనకు కలిసొచ్చే అవకాశముంది.

**17 ఏళ్లకే యుద్ధరంగంలో..** ఖమేనీ రెండో కుమారుడు మొజ్తాబా. ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవానికి పదేళ్ల ముందు (1969).. మషాద్ నగరంలో ఆయన జన్మించారు. నాటి ఇరాన్ పాలకుడు షా మొహమ్మద్ రెజా పహ్లవికి వ్యతిరేకంగా తన తండ్రి చేస్తున్న పోరాటాన్ని చూస్తూ పెరిగారు. ఇస్లామిక్ విప్లవ భావజాలాన్ని తనలో అణువణువునా నింపుకొన్నారు. 17 ఏళ్ల వయసులోనే ఇరాన్-ఇరాక్ యుద్ధంలో పాల్గొన్నారు. ఇరాన్ కన్జర్వేటివ్ నాయకుడు ఘోలమ్ అలీ కుమార్తె జహ్రా హదద్ ఆదెల్‌ను మొజ్తాబా వివాహం చేసుకున్నారు. మిగతా 2లో

## అమెరికాకు రక్షణ కవచాల కొరత

**ఇరాన్ ధ్వంసం చేసిన జోర్డాన్‌లోని అమెరికా వైమానిక స్థావరంలో ఉన్న థాడ్ గగనతల రక్షణ వ్యవస్థ**

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 11)**
"మేం ఆయుధాల కొరతను ఎదుర్కోవడం లేదు. ఎప్పుడూ లేనంతగా మా దగ్గర నిల్వలు ఉన్నాయి" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం చెబుతున్నా.. రక్షణ నిపుణులు మాత్రం ఇందుకు భిన్నంగా స్పందిస్తున్నారు. ఇరాన్‌తో యుద్ధం మూడు నుంచి నాలుగు వారాలు దాటి కొనసాగితే ఆయుధాల కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత యుద్ధంలో ఇరాన్ చౌకగా తయారు చేసిన డ్రోన్లను భారీ సంఖ్యలో వినియోగిస్తోంది. ఒక్కో డ్రోన్ ధర కేవలం 20 వేల నుంచి 50 వేల డాలర్లలోపే. అయితే వీటిని ఎదుర్కోవడానికి అమెరికా వినియోగిస్తున్న ఒకొక్క ఇంటర్‌సెప్టర్ క్షిపణి ధర మాత్రం 1.5 మిలియన్ డాలర్ల పైమాటే. ఆర్థికపరమైన మిగతా 2లో

## చమురు ఆందోళన వేళ.. మోదీ కీలక భేటీ

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 11)**
ఇరాన్ యుద్ధం భారత్‌లో ఇంధన ఆందోళనలు రేకెత్తిస్తోంది (×తీుఱఅ ఔతీ). దేశ ప్రజలకు చమురు, గ్యాస్ లభ్యతలో అంతరాయం కలగకుండా చూసేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో ఉన్నతస్థాయి చర్చలు జరిపారు. ఎల్‌పీజీ నిల్వలు, సరఫరాపై సమీక్ష జరిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని



జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో ప్రపంచ చమురు సరఫరాకు జీవనాడి అయిన హార్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

## ఏపీలో గ్యాస్ కొరత లేదు.. ఆందోళన వద్దు: మంత్రి నాదెండ్ల



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 11)**
రాష్ట్రంలో ఎల్‌పీజీ కొరత లేదని, ప్రజలు అనవసర ఆందోళనకు గురికావొద్దని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చారు. గృహ అవసరాలతోపాటు వాణిజ్య అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని, ప్రస్తుతానికి ఇబ్బందేమీ లేదన్నారు. గ్యాస్ అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా జిల్లాల జాయింట్ కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

ఇష్టానుసారం ధరలు పెంచినా, వదంతులు వ్యాప్తి చేసినా.. కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గృహావసరాలకు ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైతే ప్రాధాన్యం ప్రకారం వాణిజ్య అవసరాలకు గ్యాస్ అందించే ఏర్పాటు చేస్తామన్నారు. రోజువారీ అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వల్లో ఏమాత్రం తేడా వచ్చినా.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ముందుకు వెళ్తామన్నారు.

## మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి ఆర్టీఓగా చంద్ర రాంబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 10)

మార్కాపురం నూతన జిల్లాకు ఇంచార్జి ప్రాంతీయ రవాణా శాఖ అధికారి గా చంద్ర రాంబాబు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర రవాణా శాఖ అధికారి ఉత్తర్వులను జారీ చేశారు. ఈయన గతంలో ఇక్కడ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేశారు. ఆ సమయంలో సమర్ధవంతమైన అధికారిగా ఈ ప్రాంతంలో పేరు సంపాదించుకున్నారు. అలాగే మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్‌గా కె ఎల్ రావు నియమితులయ్యారు.

## సౌత్ ఇండియా పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు విజయం

### అభినందించిన జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)

కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో జరిగిన సౌత్ ఇండియా పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రకాశం జిల్లాకు చెందిన క్రీడాకారులు విజయం సాధించారు. విజయం సాధించిన యం కావ్య, జి శక్తీ ధర శ్రీ చంద్ర లను జిల్లా కలెక్టర్ రాజాబాబు మంగళవారం తన ఛాంబర్‌లో వారిని ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళితే యం కావ్య 57 కిలోల విభాగంలో కంస్య పథకం, జి శక్తీ ధర శ్రీచంద్ర 120 కేజీల విభాగంలో కాంస్య పథకం సాధించారు. వీరిని జిల్లా కలెక్టర్ రాజాబాబుతో పాటు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ జి రాజారాజేశ్వరి, ప్రకాశం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ జి భక్తధ్రువుడు, ప్రకాశం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి పవన్ కుమార్ లు అభినందినట్లు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ జి రాజారాజేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు.

## మండలంలో నేడు విద్యుత్ నిలిపివేత

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 10)

మండలంలో పొన్నలూరు విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల 11 కెవి ముప్పాళ్ళ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా పలు గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ ఎఈ ఓ ప్రకటనలో కోరారు. విద్యుత్ సౌకర్యం నిలిపివేసే ప్రాంతాలు వికేడి కండ్రిక, ముత్రాస్ పాలెం, సింగరభట్ల పాలెం, ముప్పాళ్ళ, ఆజీ పాలెం, వెల్లటూరు, వేంపాడు, ఉప్పలదిన్నె, రావులకొల్లు

మొదటి పేజీ తరువాయి

## జనసేన రాష్ట్రస్థాయి వేడుకల్లో మార్పులు

పార్టీ శ్రేణుల్ని ఆదేశించారు. జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను ఈసారి రాష్ట్ర స్థాయిలో పిఠాపురంలో నిర్వహించాలని తొలుత భావించారు. అయితే వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే నివేదికల్ని పరిగణనలోకి తీసుకొని.. అందుకు అనుగుణంగా మార్పులు చేశారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా కాకుండా జిల్లా, నగర, మండల కేంద్రాల్లో నిర్వహించి కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగించాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. జన సైనికులకి, వీర మహిళలకు, జనసేన నాయకులకు పండగ లాంటి రోజైన మార్చి 14న పార్టీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు.

## అది ఫేక్ ప్రచారం... వాటిని నమ్మొద్దు

దాడులు అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాల విధ్వంసం జరుగుతున్నట్లు వైసీపీ ఫేక్ ముఠా ప్రచారం చేస్తోంది... ఇందులో ఎలాంటి వాస్తవం లేదు... వీటిని నమ్మొద్దు... ప్రజల మధ్య కులం, మతం, ప్రాంతం పేరుతో అలజడి రేపేందుకు యత్నిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు."అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణం సందర్భంగా తీసిన వీడియోలతో ఫేక్ ప్రచారం చేస్తున్నారు. దేవాలయ గర్భాలయం, విమానగోపురం, అర్థ మండపం రాతి నిర్మాణపు పనులు 60 శాతం పూర్తయ్యాయి. దేవస్థానం వైదిక కమిటీ సభ్యుల తీర్మానం ప్రకారం, ఆగమ సలహాదారుల సూచనల మేరకు ఫిబ్రవరి 28న శాస్త్రోక్తంగా పాత ఆలయాన్ని తొలగించారు. ఫేక్ ప్రచారం చేస్తున్న వైసీపీ పేటియం బ్యాచ్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలు నిజానిజాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అంటూ నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఇకపై నాలుగు కేటగిరీలుగా గ్రామ పంచాయతీలు

ఈ పంచాయతీలలో పట్టణ తరహా సౌకర్యాలు కల్పిస్తారు.గ్రేడ్-1 పంచాయతీ: 3 వేల నుంచి 10 వేల మధ్య జనాభా, రూ.30 లక్షల నుంచి రూ.కోటి లోపు వార్షిక ఆదాయం ఉండాలి. గిరిజన ప్రాంతాల్లో 2,500 నుంచి 5 వేల మధ్య జనాభా ఉండాలి. మండల కేంద్రంగా ఉన్న పంచాయతీలు ఈ గ్రేడ్ కిందికి వస్తాయి.గ్రేడ్-2 పంచాయతీ: 2 వేల లోపు జనాభా ఉండాలి. గిరిజన ప్రాంతాల్లో జనాభా 1,500 నుంచి 2 వేల మధ్య ఉండాలి.గ్రేడ్-3 పంచాయతీ: 1,500 కంటే తక్కువ జనాభా ఉన్న పంచాయతీలను ఈ కేటగిరీలో చేర్చారు.

ఈ నూతన వర్గీకరణతో పంచాయతీలకు వాటి జనాభా, ఆదాయ వనరులకు అనుగుణంగా నిధుల కేటాయింపు, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన సులభతరం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. పెద్ద గ్రామాల్లో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సేవలు అందించేందుకు ఈ వ్యవస్థ దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## వ్యూహాల్లో మేటి.. సైన్యంతో మైత్రి

**ఐఆర్‌జీసీతో సాన్నిహిత్యం :** ఇరాన్‌లో అత్యంత శక్తిమంతమైన బలగం- ఐఆర్‌జీసీ. ఇరాక్‌తో యుద్ధంలో ఐఆర్‌జీసీ విభాగమైన హబీబ్ ఇబన్ మజహిర్ బెటాలియన్‌లో భాగంగా మొజ్తాబా పోరాడారు. అప్పట్నుంచి ఆ దళంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. తన తండ్రి సుప్రీం లీడర్‌గా ఉన్నప్పుడే సైన్యంపైనా ఆయన నియంత్రణ సాధించారు. అణ్వస్త్రాలను తయారు చేసేందర్నికు అవసరమైన శుద్ధ యురేనియం నిల్వల విషయంలోనూ మొజ్తాబాకు పట్టుంది. ఇకపై సైన్యం, ఐఆర్‌జీసీల కమాండర్-ఇన్-చీఫ్‌గా ఆయన ఉంటారు. ఇరాన్ యుద్ధ వ్యూహాల్లో ఆయనదే తుది మాటగా ఉంటుంది.

**భార్య, కుమారుణ్నీ కోల్పోయి..** అమెరికా, ఇజ్రాయెల్ ఇటీవల జరిపిన సంయుక్త దాడుల్లో మొజ్తాబా తన తల్లిదండ్రులను కోల్పోయారు. అయితే ఆయన విషాదం అక్కడికే పరిమితం కాదు. మొజ్తాబా భార్య, ఓ కుమారుడు కూడా ఈ యుద్ధంలో మరణించారు. పవిత్ర రంజాన్ మాసంలో వారిని కోల్పోవడంతో మొజ్తాబాకు ఇరాన్‌లో సానుభూతి, మద్దతు గణనీయంగా పెరిగాయి.

**ఆరోపణలు.. విమర్శలు..** మొజ్తబా చుట్టూ వివాదాలూ తక్కువేం కాదు. ఒకానొక సమయంలో ఏకంగా తన తండ్రి ఫోన్‌నే ట్యాపింగ్ చేసి.. పాలనా వ్యవహారాలను గుప్పిట్లోకి తీసుకున్నట్లు ఆయనపై ఆరోపణలున్నాయి. ఇరాన్ ప్రభుత్వరంగ వార్తాసంస్థను పూర్తిగా తన నియంత్రణలో ఉంచుకున్నారని, 2009లో ఇరాన్‌లో అధ్యక్ష ఎన్నికల తర్వాత చెలరేగిన నిరసనలను కర్కశంగా అణచివేయించారని విమర్శలున్నాయి. ప్రాంతీయంగా అస్థిర పరిస్థితులను సృష్టించాలన్న ఆయతుల్లా అలీ ఖమేనీ ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్తున్నారంటూ.. మొజ్తాబాపై 2019లో అమెరికా ఆంక్షలు విధించింది.

**తెరవెనుక ఉంటూ..** మొజ్తాబా ఇప్పటివరకూ ఎన్నడూ ప్రభుత్వ పదవులను చేపట్టలేదు. గోప్యంగా ఉంటూ పనులు జరిపించేందుకే ఎక్కువగా ఇష్టపడేవారు. మొజ్తాబా ప్రధానంగా మత గురువే. అయితే 1989లో తన తండ్రి సుప్రీం లీడర్‌గా నియమితులైనప్పటి నుంచీ.. పరిపాలనా వ్యవహారాల్లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తూ అధికార కేంద్ర బిందువుగా, శక్తిమంతమైన నాయకుడిగా ఎదిగారు. పవర్‌బ్రోకర్‌గా పేరు తెచ్చుకున్నారు. దీంతో తదుపరి సుప్రీం లీడర్ అయ్యేందుకు గట్టి పోటీదారుగా చాలా ఏళ్ల నుంచి అందరూ ఆయన్ను భావిస్తూ వచ్చారు. సుప్రీం లీడర్ అవ్వాలంటే 'ఆయతుల్లా' హోదా తప్పనిసరి. మొజ్తాబా 2022లో దాన్ని పొందారు. తండ్రి స్థానాన్ని ఆయనే భర్తీ చేస్తారనే ప్రచారం అప్పట్నుంచి మరింత ఊపందుకుంది.

**తండ్రి బాటలోనే..?** ఆయతుల్లా అలీ ఖమేనీ మరణించినప్పటి నుంచి మొజ్తాబా బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. ఆయన ఇరాన్‌ను ఎలాంటి వ్యూహాలతో నడిపిస్తారన్నదానిపై ప్రస్తుతం సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే తండ్రి బాటలోనే అమెరికా, ఇజ్రాయెల్‌ల విషయంలో వైరిభావంతోనే మొజ్తాబా ముందుకెళ్లే అవకాశాలు ఎక్కువ. తన తండ్రి ప్రాణాలను బలిగొన్నందుకు వాటిపై ఆయన ప్రతీకారేచ్ఛతో రగిలిపోతుండొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సుప్రీం లీడర్ కార్యాలయంలో దీర్ఘకాలం పనిచేసిన అనుభవం ఉండటంతో పాటు సైన్యం, ఐఆర్‌జీసీతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటం వల్ల.. దేశీయంగా ఏవైనా నిరసనలు తలెత్తితే ఉక్కుపాదంతో అణచివేసేందుకు మొజ్తాబా వెనుకడుగు వేయకపోవచ్చని వారు పేర్కొంటున్నారు.

## అమెరికాకు రక్షణ కవచాల కొరత

ఈ అంతరం యుద్ధంలో అమెరికాపై ప్రభావం చూపనుందని నిపుణులు అంటున్నారు. పోరు మొదలైన 100 గంటల్లోనే 2 వేలకు పైగా స్మార్ట్ బాంబులను అగ్రరాజ్యం ప్రయోగించింది. వీటి ఖరీదే.. 3.7 బిలియన్ డాలర్లు. అంతేకాదు.. వందల సంఖ్యలో ఇరాన్ ప్రయోగిస్తున్న క్షిపణులను అడ్డుకోవడానికి అంతకంటే ఎక్కువ సంఖ్యలో ఇంటర్‌సెప్టర్లను అగ్రరాజ్యం వినియోగించాల్సి వస్తోంది. అత్యంత ఖరీదైన గగనతల రక్షణ వ్యవస్థలతో(పేట్రియాటిక్, థాడ్) ఎదుర్కోవాల్సి వస్తోంది. దీంతో వీటి నిల్వలు భారీగా తరిగిపోతున్నాయని వార్తలొస్తున్నాయి.

**రాడార్ వ్యవస్థలే లక్ష్యం**

అమెరికా క్షిపణులను, వైమానిక దాడులను అడ్డుకోవడం కష్టమని ఇరాన్‌కు తెలుసు. అందుకే గగనతలంలో అగ్రరాజ్యానికి కళ్లు, చెవులుగా పనిచేసే రాడార్ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుంది. సౌదీ అరేబియా, జోర్డాన్, బహ్రెయిన్, కువైట్, ఖతార్, యూఏఈల్లో ఈ వ్యవస్థలు ఉన్నాయి. వీటిపై గురిపెట్టి.. ఇరాన్ డ్రోన్ దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో జోర్డాన్‌లో అమెరికా స్థావరంలోని దాదాపు 300 మిలియన్ డాలర్ల విలువైన థాడ్ రక్షణ వ్యవస్థ ధ్వంసమైంది. ఈ రాడార్ లేకపోతే క్షిపణులు ఎక్కడ నుంచి వస్తున్నాయో గుర్తించడం, అడ్డుకోవడం కష్టమవుతుంది. కువైట్‌లోనూ మూడు రాడార్ వ్యవస్థలకు ఇరాన్ డ్రోన్లు నష్టం కలిగించాయి. సౌదీ అరేబియాలోని అమెరికా స్థావరమైన ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్‌బేస్‌లో కీలక రాడార్ వ్యవస్థను ఈ డ్రోన్లు దెబ్బతీశాయి.ఆయుధ నిల్వల విషయంలో అమెరికా అప్రమత్తంగా ఉండాలని సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (సీఎస్ఐఎస్) ఇటీవల అమెరికాను హెచ్చరించింది. ఆ నివేదిక ఏం చెప్పిందంటే..

## భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా జగన్ పాలన సాగించాడు

తెచ్చే మార్గాలను గాలికొదిలేసిన జగన్, తన కంపెనీల ఆదాయానికి మాత్రం ఎలాంటి లోటు రాకుండా చూసుకున్నారు. భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చేందుకు సిమెంట్ బస్తాపై రూ.3 పెంచి, ప్రజలపై ఏకంగా రూ.165 కోట్ల భారం మోపారు. ఈ నిర్ణయంతో భారతి సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగింది. మరోవైపు, సాక్షి పత్రికకు ప్రకటనల రూపంలో రూ.400 కోట్లకు పైగా కట్టబెట్టారు. ప్రత్యేక జీవోలు జారీ చేసి వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో బలవంతంగా సాక్షి పత్రికను కొనిపించారు. దీన్నిబట్టి ఆయన పాలన ఎవరి కోసం సాగిందో స్పష్టమవుతోంది" అని పార్థసారథి విమర్శించారు.

**ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే సాక్ష్యం**

జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆయన సృష్టించిన ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే సాక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రం మొత్తం రూ.9.70 లక్షల కోట్ల అప్పు చేసిందని, ఈ అప్పులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏటా రూ.71,800 కోట్లు అసలు, వడ్డీల రూపంలో చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పుడు అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చుని, కూటమి ప్రభుత్వంపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.87 వేల కోట్లు అప్పు చేసిందని దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ కాగ్ నివేదిక ప్రకారం ఆ ఏడాదిలో మొత్తం అప్పు రూ.81 వేల కోట్లు. అందులో తొలి మూడు నెలలు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వమే రూ.27,025 కోట్లు అప్పు చేసింది. ఆ తర్వాత తొమ్మిది నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.53 వేల కోట్లు మాత్రమే అప్పు చేసింది. జగన్ చేసిన అప్పులతో ఆస్తులు సృష్టించలేదు, కానీ మేం మూలధన వ్యయం కింద రూ.16 వేల కోట్లు ఖర్చుచేసి భవిష్యత్ తరాలకు ఆస్తులను అందిస్తున్నాం" అని పార్థసారథి వివరించారు.

**సంక్షేమం, అభివృద్ధిలో ముందున్నాం**

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలులో రాజీ పడటం లేదని మంత్రి తెలిపారు. "జగన్ హయాంలో ఐదేళ్లలో అమ్మ ఒడికి రూ.26 వేల కోట్లు ఖర్చు చేస్తే, మా ప్రభుత్వం ఐదేళ్లలో రూ.35 వేల కోట్లు ఖర్చు చేయనుంది. సామాజిక పింఛన్లకు జగన్ రూ.58,500 కోట్లు ఖర్చు చేస్తే, మేం కేవలం 20 నెలల్లోనే రూ.58,654 కోట్లు చెల్లించాం. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో రాష్ట్రంలో మళ్లీ విశ్వసనీయత పెరిగింది. జగన్ పాలనలో వెళ్లిపోయిన కంపెనీలు తిరిగి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నాయి. ఇప్పటికే 20 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చి, 20 నెలల్లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. తద్వారా 6.50 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం. ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు.

అన్నం పెట్టే రైతులను సైతం జగన్ మోసం చేశారని, ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.1600 కోట్లు చెల్లించకుండా వెళ్ళిపోయారని పార్థసారథి మండిపడ్డారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తోందని తెలిపారు. పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులను నాశనం చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను పక్కదారి పట్టించి రాష్ట్రాన్ని ఐదేళ్లు వెనక్కి నెట్టిన జగన్, ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టాలని చూడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

## ఘనంగా శ్రీరాములు 105వ జయంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)

ఎపియన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శ్రీరాములు 105వ జయంతి వేడుకలు మంగళవారం ఒంగోలు యన్‌జిఓ హోమ్‌లో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె శరత్ బాబు, అర్‌సిహెచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు మాట్లాడుతూ కేవలం ఆమనగంటి శ్రీరాములు పోరాట ఫలితమే ఉద్యోగులు అంభవిస్తున్న అనేక హక్కులు అని అన్నారు. ఆమనగంటి శ్రీరాములు వారి వలనే డిఎ లు, హెచ్‌అర్‌ఏ లాంటి రాయితీలు సాధ్యం అయ్యాయన్నారు. ఎపియన్‌జిఓ నాయకత్వానికి వారి జీవితం స్ఫూర్తి అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాగా విచ్చేసిన ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పసుపులేటి పిచ్చయ్య మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ ఐక్యమత్యంగా ఉంటేనే హక్కులు కాపాడుకోవచ్చని, ఆమనిగంటి శ్రీరాములు యన్‌జిఓ అసోసియేషన్‌లో పనిచేసే వారికి స్ఫూర్తి అన్నారు. ఇలా వారి జన్మదినోత్సవ వేడుకలు జరిపి భవిష్యత్ తరాలకు వారి పోరాట గాథలు తెలియజేయడం మంచి కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమానికి మరొక అతిథిగా విచ్చేసిన మాజీ జిల్లా కోశాధికారి పి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఏ విద్యాసాగర్ ఒక మంచి సాంప్రదాయం ఎపియన్‌జిఓ అసోసియేషన్‌లో ఆవిష్కరించారన్నారు. శ్రీరాములు ని ఆదర్శంగా తీసుకొని ఉద్యోగుల హక్కుల కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అర్‌సిహెచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల కోసం తన జీవితం మొత్తం వెచ్చించిన నాయకులు అమనిగంటి శ్రీరాములు, అదే విధంగా పసుపులేటి పిచ్చయ్య, పి రాజ్యలక్ష్మి, ఎపియన్‌జిఓ అసోసియేషన్‌కు ఎనలేని సేవలు చేశారని వారు అందరకీ స్ఫూర్తి అని అన్నారు.





ఈ కార్యక్రమంలో జిల్లా సహద్యక్షులు ఎం వేంకటేశ్వర రావు, జిల్లా కోశాధికారి కె శివ కుమార్, కార్యనిర్వహక కార్యదర్శి బి కృష్ణ కిషోర్, ఉపాధ్యక్షులు తోట శ్రీనివాసు, పి రామాంజనేయులు సంయుక్త కార్యదర్శులు డి మధుసూదన రెడ్డి, వి రాజేష్, యం శ్రీనివాస రావు ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజెస్ కార్యదర్శి షేక్ మగ్దుమ్ షరీఫ్, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పి మాధవి, జిల్లా మహిళా విభాగం చైర్ పర్సన్ కె కోటేశ్వరమ్మ, జిల్లా కన్వీనర్ సి హెచ్ శిరీష, ఒంగోలు పట్టణ కార్యవర్గ సభ్యులు కరిముల్లా, అంకబాబు, వెంకటేశ్వర్లు, శ్రీధర్, నారాయణమ్మ, షేక్ జిలానీ, రత్నాకర్, కట్టా సునీల్, తెళ్ళమేకల శ్రీనివాసరావు, లక్ష్మి రాజ్యం, తులసి, జయమ్మ, కళావతి, షమ్మి, శివ జ్యోతి, దేవమ్మ, మస్తాన్ బి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎపియన్‌జిఓ అసోసియేషన్ కి చిరకాలంగా సేవలు చేసిన మాజీ నాయకులు పసుపులేటి పిచ్చయ్య, పి రాజ్యలక్ష్మి, తదితరులకు సన్మానం చేశారు.









ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ **వెలుగు**

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

11.03.26 బుధవారం


## ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆటోలకు
# డిజిటలైజేషన్ నెంబర్ స్టిక్కర్లు


**స్టిక్కర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు**
**ప్రయాణికుల భద్రత కోసం ఆటోలకు డిజిటల్ స్టిక్కర్లు**
**ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి**
**మీ భద్రతే ప్రకాశం జిల్లా పోలీసుల బాధ్యత**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 10)**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఆటోలకు పోలీస్ డిజిటలైజేషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ డిజిటల్ నెంబర్లు స్టిక్కర్లను ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు మంగళవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా ఆటో ప్రయాణికులకు, తాము ప్రయాణిస్తున్న ఆటోలకి సంబంధించిన పూర్తి వివరాలను అందుబాటులో ఉంచడంతో పాటు, వారు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరడానికి భరోసా కల్పించడమే ఈ డిజిటల్ నెంబర్లు కేటాయింపు యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు పట్టణంలో నడిచే ఆటోలకు ప్రత్యేకంగా డిజిటలైజేషన్‌లో నంబర్ కలిగిన స్టిక్కర్లు అమర్చే ప్రక్రియను ప్రారంభించారు. ఈ విధానం ద్వారా ఆటోలను సులభంగా గుర్తించడం, ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచడం, అలాగే ప్రజలకు మరింత భద్రత కల్పించడం లక్ష్యంగా పోలీసు శాఖ వినూత్నంగా చర్యలు చేపట్టింది. డిజిటలైజేషన్ నెంబర్ స్టిక్కర్ల ద్వారా ప్రతి ఆటోకు ప్రత్యేక గుర్తింపు ఉండడంతో అవసరమైన సందర్భాల్లో పోలీసులు వేగంగా సమాచారాన్ని గుర్తించే అవకాశం ఉంటుంది. ప్రయాణికులు కూడా ఆటో వివరాలను సులభంగా గుర్తించగలిగే విధంగా ఉపయోగపడుతుందన్నారు. ఇది చట్టవిరుద్ధ కార్యకలాపాలను నియంత్రించడంలో కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందులో డ్రైవర్‌కు సంబదించి పూర్తి వివరములతో ఏ4 సైజ్ డిస్‌ప్లే బోర్డు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన 2 స్టిక్కర్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. డ్రైవర్స్, ఓనర్స్ ఇద్దరికి వెబ్‌సైట్‌కు సంబధించిన పూర్తి సమాచారం ఏ4 సైజ్ డిస్‌ప్లే కార్డు, క్యూఆర్ కోడ్‌తో కూడిన 2 స్టిక్కర్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రయాణికులు ప్రయాణించు సమయమున ఆటో లో డ్రైవరు సంబధించిన పూర్తి సమాచారంతో కూడిన క్యూఆర్ కోడ్ ఉంటుందన్నారు. ప్రయాణికులు ఆటో ఎక్కిన తరువాత మీయొక్క భద్రత దృష్ట్యా క్యూ ఆర్ కోడ్ ను స్కాన్, ఫోటో తీసుకున్న యెడల ఆటో డ్రైవర్,



ఓనర్ ల యొక్క పూర్తి వివరాలు ఈ క్రింద విధముగా కనపడతాయన్నారు. ఇది క్యూ ఆర్ కోడ్ గూగుల్ లెన్స్ ద్వారా స్కాన్ ద్వారా పని చేస్తుందని జిల్లా ఎస్పి అన్నారు. క్యూఆర్ కోడ్ గూగుల్ లెన్స్ ద్వారా స్కాన్ చేసిన తరువాత ఆప్షన్స్ వస్తాయన్నారు. ఆటో డ్రైవర్, ఓనర్ గురించి పూర్తి విరాలు ప్రింట్ తీసుకోవచ్చున్నారు. ఆటోలో ప్రయాణించు ప్రయాణికులు తమ కుటుంబ సభ్యులకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఏ వాహనంలో ప్రయాణిస్తున్నామో వాట్సాప్ ద్వారా షేర్ చేయవచ్చని తెలిపారు. ప్రయాణికులు ఒక చోట నుండి వారు వెళ్ళే గమ్యస్థానంకు సంబంధించిన లొకేషన్ అత్యవసర సమయంలో మాత్రమే ట్రాక్ లోకేషన్ ఎంచుకున్న యెడల పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడం వలన పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం చేరుతుందన్నారు. ఆటో డ్రైవర్ యొక్క ప్రవర్తన తీరు పై మీ యొక్క అభిప్రాయంను రేటింగ్ ద్వారా తెలపవచ్చున్నారు. ఆటో లో మీరు ప్రయాణిస్తున్నప్పుడు మీ యొక్క వస్తువులు మరిచిపోయిన యెడల, ఆటో డ్రైవర్ ఏదైనా ఇబ్బంది పెట్టిన యెడల పోలీస్ కంట్రోల్ రూమ్‌కు కంప్లైంట్ చేయవచ్చున్నారు. మీరు ప్రయాణించు అత్యవసర సమయములో 112 కు కాల్ చేయవచ్చని వివరించారు. మీరు ప్రయాణిస్తున్నప్పుడు మీకు అత్యంత దగ్గర ఉన్న పోలీస్ స్టేషన్ యొక్క పోలీస్ ఆఫీసర్స్ యొక్క ఫోన్ నెంబర్స్ డిస్‌ప్లే అవుతుంది. అత్యవసర సమయమున మీరు ఆ నెంబర్స్‌కు కాల్ చేయవచ్చున్నారు. డిజిటల్ నెంబర్స్ తీసుకోవాలంటే ఆటో ఓనర్, డ్రైవర్లు తమ వాహనం యొక్క పూర్తి వివరాలతో పాటు తమ ఆధార్ కార్డులను, డ్రైవింగ్ లైసెన్స్‌ను, పాస్ పోర్ట్ సైజు ఫోటోలను ట్రాఫిక్ పోలీసు వారికి అందించవలసి ఉంటుందన్నారు. (తరువాయి 4లో...)

## ఒంగోలు కార్పొరేషన్‌లో ఏసీబీ విస్తృత సోదాలు

**బీపీఎస్, ఎల్ఆర్ఎస్ అమలులో అక్రమాల ఆరోపణలు**
**టౌన్ ప్లానింగ్ విభాగంలో కొనసాగుతున్న తనిఖీలు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)**

బీపీఎస్ (బీపీఎస్), ఎల్ఆర్ఎస్ అమలులో టౌన్ ప్లానింగ్ విభాగంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆకస్మిక సోదాలు చేపట్టారు. దీనిలో భాగంగా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇన్స్పెక్టర్లు బి రమేష్ బాబు, కట్టా శ్రీనివాసులు, సిహెచ్ శేషు నేతృత్వంలో ప్రత్యేక బృందాలు కార్యాలయంలో రికార్డులు, ఫైళ్లు, అనుమతులకు సంబంధించిన పత్రాలను ఆఫ్ లైన్‌తో పాటు ఆన్ లైన్లో పరిశీలిస్తున్నారు. ప్లానింగ్ విభాగంలో ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు అకౌంట్స్, లెడ్జర్ క్యాష్ బుక్ తో పాటు కీలక వ్యక్తుల వ్యక్తి గత బ్యాంకు అకౌంట్లు, సాలరీ అకౌంట్లు, డిజిటల్ లావాదేలకు సంబంధించిన డేటా కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల పై వచ్చిన ఫిర్యాదులను ఆధారంగా చేసుకొని ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

4

## సెర్ప్ సహకారంతో సాగులో సత్తా చాటుతున్న మహిళా రైతు లక్ష్మీ తిరుపతమ్మ

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 10)**

బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం రాంబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన ఎం లక్ష్మీ తిరుపతమ్మ వ్యవసాయంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. చాలా మంది వ్యవసాయం లాభదాయకం కాదని భావించే సమయంలో ఆమె మాత్రం కేవలం ఒక ఎకరం భూమితో సాగు ప్రారంభించి నేడు ఆధునిక పద్ధతులతో ఏటా లక్షల రూపాయల ఆదాయం పొందుతున్నారు. ప్రారంభంలో సంప్రదాయ పద్ధతిలో పూల సాగు చేసిన ఆమె, కుటుంబ ఆర్థిక పరిస్థితిని




మెరుగుపరుచుకోవాలనే లక్ష్యంతో అంజలి స్వయం సహాయక సంఘం ఎస్‌హెచ్‌జిలో సభ్యురాలిగా చేరారు. సెర్ప్ లైవ్లీహుడ్ యూనిట్ ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణ పొందిన తర్వాత ఆమె సాగు విధానంలో మార్పులు తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆమె తన సాగును రెండు ఎకరాలకు విస్తరించి, మల్టీ లెవెల్ విధానంలో పూల సాగుతో పాటు అంతర పంటగా పచ్చిమిర్చి సాగు చేస్తున్నారు. ఒకే భూమిలో రెండు పంటలు

4

## వడగాలులు, డీహైడ్రేషన్ వలన ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 10)**

వడగాలులు, డీహైడ్రేషన్ వలన ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈ దిశగా తీసుకోవలసిన చర్యలపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా



4

## ఒంగోలు కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)**

ఒంగోలు నగర పాలక సంస్థ ప్రత్యేక పాలనాధికారిగా జిల్లా కలెక్టర్ పి రాజబాబును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ల పదవీకాలం ఈ నెల 17వ తేదీ పూర్తి కావస్తుండడంతో ప్రభుత్వం నియమించడం జరిగింది.

4

## కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)**
కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లోకి ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. మంగళవారం నగరంలోని పార్టీ కార్యాలయం నందు నగర పరిధిలోని 17వ డివిజన్ (పెళ్లూరు), 10వ డివిజన్ కొప్పోలు, ఒంగోలు మండలంలోని ఉలిచి గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ప్రజలకు అందాల్సిన సంక్షేమంలో ఏ మాత్రం జాప్యం లేకుండా చేస్తున్న విషయాలు వారికి వివరించాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తంగిరాలపల్లి అభివృద్ధికి శ్రీకారం



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 10)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి లక్ష్యంతో మండలంలోని తంగిరాలపల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు సహకారంతో, ఏపిఆర్‌డిసి డైరెక్టర్ నక్కా శ్రీను, టిడిపి యూనిట్ ఇన్‌చార్జి తోకల ఎల్లయ్య లు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పనులు గ్రామీణ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తాన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మార్చి 10)**
అర్చక సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పరాభవ నామ సంవత్సర తెలుగు పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రతి కుటుంబానికి ఆనందాలు, సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అర్చకులు, బ్రాహ్మణుల సంక్షేమానికి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ధూపదీప నైవేద్య పథకం ద్వారా రూ.10 వేల సహాయం అందించడమే కాకుండా, అర్చకులకు కనీస వేతనం కింద రూ.15 వేల చొప్పున అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్చకుల సమస్యల పరిష్కారం, బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అర్చక సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి వేదాంతం కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు నారాయణ శ్రీనివాసాచార్యులు, వేదాంతం వెంకట హనుమంతాచార్యులు, సభ్యులు కె సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆటోలకు డిజిటలైజేషన్ నెంబర్ స్టిక్కర్లు



ఆ వివరాలను పోలీసు వారు తమ వద్ద ఉన్న ప్రత్యేకమైన వెబ్ సైట్ లో పొందుపరిచి, ఆ వివరాలతో కూడిన ఒక క్యూ ఆర్ కోడ్‌ను రూపొందించి ప్రత్యేకమైన డిజిటల్ నెంబర్ కలిగిన స్టిక్కర్ ను ఆటోల డ్రైవర్లు, ఓనర్లకు అందించడం జరుగుతుందన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు, యజమానులు పోలీస్ వారికి సహకరించి, తమ వివరాలను అందించి డిజిటల్ నెంబర్లు పొందాలి. ఇలా చేయడం ద్వారా నేర నియంత్రణ మరియు ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల సౌకర్యాల నిమిత్తం, ప్రయాణికుల భద్రత కొరకు పోలీసు వారు తీసుకొన్న నిర్ణయాలకు మీ సహకారాన్ని అందించాలన్నారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ స్టిక్కర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ముఖ్యంగా మహిళలు మరియు వృద్ధుల పట్ల గౌరవంతో ప్రవర్తించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని, లైసెన్స్ కలిగిన వ్యక్తులు మాత్రమే ఆటోలు నడపాలని, డ్రైవర్ సీటు పక్కన అనవసరంగా వ్యక్తులను కూర్చోబెట్టకూడదని కూడా సూచించారు. ప్రయా ణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేయరాదన్నారు.

ఆటోలో దొరికిన బ్యాగ్‌ను పోలీసు వారికి అప్పగించి నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్‌లను జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు అభినందించారు. ఇటీవల ఒంగోలు కోర్ట్ సెంటర్ వద్ద ఆటో ఎక్కి ప్రయాణించి దిగేటప్పుడు తన విలువైన బ్యాగును మర్చిపోయి వెళ్లారు. ఆ ఆటోను నడిపిన ఒంగోలు బాలాజీ నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ గద్దె నాగేశ్వరరావు ఆ బ్యాగును గుర్తించి వెంటనే ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఆ బ్యాగులో సుమారు రూ.30 లక్షల విలువ గల బంగారం, నగదు ఉన్నాయి. అలాగే ఒంగోలు బిలాల్ నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ షేక్ ఖలీల్ వెంకటేశ్వర కాలనీ నుండి ప్రయాణికులను ఎక్కించుకుని ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ వరకు వారిని దించారు. ప్రయాణికులు దిగిన తర్వాత ఆటో వెనుక భాగంలో ఉన్న బ్యాగును మర్చిపోయి వెళ్లారు. దానిని గుర్తించిన ఆటో డ్రైవర్ షేక్ ఖలీల్ వెంటనే ఆ బ్యాగును ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు అప్పగించారు. ఆ బ్యాగులో సుమారు 6 సవర్ల బంగారం, వెండి, నగదు ఉన్నాయి. బంగారు ఆభరణాలు, నగదుతో దొరికిన బ్యాగ్ ను ఎంతో నిజాయితీగా పోలీసులకు అప్పగించి తన ఔనత్యం చాటుకున్నా ఆటో డ్రైవర్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎఆర్ డీఎస్పీ కె శ్రీనివాసరావు, ఒంగోలు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జగదీష్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఆర్ఐ రమణారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ కోటయ్య, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.








# ఒంగోలు కార్పొరేషన్‌లో ఏసీబీ విస్తృత సోదాలు



టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన పలు అధికారుల పనితీరును కూడా అధికారులు సమీక్షిస్తున్నట్లు తెలిసింది. కాగా విభాగంలో కీలకమైన వ్యక్తి ముందస్తు సమాచారం వల్ల బయట పడ్డట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఒకరిద్దరు తమ వద్ద ఉన్న నగదు (సుమారు 12వేలు) కిటికీల నుంచి బయటకు విసరి వేసినట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో ఆ నగదు విషయం నిర్ధారణ చేసేందుకు నిశతంగా విచారణ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా బిపిఎస్ స్కీమ్ ద్వారా రాష్ట్రంలోనే అత్యధికంగా రూ.22 కోట్లు వసూలు రాబట్టిన కార్పొరేషన్‌గా నిలిచిన నేపథ్యంలో అంతే స్థాయిలో ముడుపులు స్వీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ సోదాలకు ప్రాధాన్యత సంతరించుకున్నట్లు విశ్లేషణలున్నాయి. అయితే సోదాల నుంచి పెద్ద చేతులు తప్పించుకున్నట్లు గుసగుసలు వినవస్తున్నాయి. సోదాల అనంతరం పూర్తి వివరాలు రాష్ట్ర స్థాయి నుంచి ప్రకటిస్తారని సమాచారం. సోదాలు మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.



# బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్

## డాక్టర్ కీర్తి సరోజ్




**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 10)**
మండలంలోని సంతరావురు ఆరోగ్య కేంద్రం పరిధిలోని 14-15 ఏళ్లు నిండిన బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయనున్నట్లు వైద్యధికారులు కె కీర్తి సరోజ్, బి నాగేంద్రలు తెలిపారు. గర్భాశయ ముఖద్వార (సెర్వికల్) క్యాన్సర్ నివారణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. మంగళవారం సంతరావురు ప్రభుత్వ అసుపత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలో 60 మందిలో 14 ఏళ్లు నిండిన 25 మంది బాలికలకు మంగళవారం హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించినట్లు తెలిపారు. వ్యాక్సిన్ ధర రూ.4 వేలు అయినా ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం దీనిని ఉచితంగా అందిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, క్యాన్సర్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వడగాలులు, డీహైడ్రేషన్ వలన ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా చర్యలు చేపట్టాలి

అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసేందుకు రాష్ట్ర హోం మంత్రి వి అనిత మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ తో పాటు డీఆర్వో బి చిన ఓబులేసు, ఇతర అధికారులు కూడా ఇందులో పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని పరిస్థితి పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అధిక ఉష్ణోగ్రతల వలన చిన్నారులకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా దృష్టి సారించాలన్నారు. రోజువారీ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు మిట్ట మధ్యాహ్నం వేళలో ఎండలో పనిచేయకుండా చూడాలన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో త్రాగునీటికి, పశువుల దాహార్తి తీర్చేందుకు నీటి కొరత లేకుండా దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ట్రాఫిక్ రద్దీ ప్రదేశాలలో వాహనదారులు నిలిచి ఉండే చోట నీడ కోసం షేడ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి బోర్ల మరమ్మతులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఆయా శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యల పై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో విపత్తుల నిర్వహణ శాఖ డిపిఎం మాధురి, డిపిఓ వెంకటేశ్వరరావు, డీఈవో రేణుక, జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, పబ్లిక్ హెల్త్, భూగర్భ జల వనరులు, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సెర్ప్ సహకారంతో సాగులో సత్తా చాటుతున్న మహిళా రైతు లక్ష్మీ తిరుపతమ్మ

సాగు చేయడం వల్ల దిగుబడి పెరగడంతో పాటు ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. ఈ విధంగా సాగు చేస్తూ ఆమె సంవత్సరానికి సుమారు రూ.4,50,000 టర్నోవర్ సాధించి, రూ.2,35,000 వరకు నికర లాభం పొందారు. అలాగే కోటయ్య స్వామి రైతు ఉత్పత్తిదారుల సమూహం ఎఫ్‌పిజిలో చురుకైన సభ్యురాలిగా ఉండి ఇతర మహిళా రైతులను ప్రోత్సహిస్తూ 'లక్షపతి దీదీ' గా గుర్తింపు పొందారు. ఆమె విజయగాథ ఇతర మహిళలకు ప్రేరణగా నిలుస్తోంది.

షణ్ముఖ వెలుగు

ePaper
www.shanmukhavelugu.com



# దళితుల భూ సమస్యలు, ఎస్సీ, ఎస్టీకేసు రిలీఫ్ పరిష్కరించాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులను కోరిన దళిత నేత నీలం నాగేంద్రరావు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 10)**

దళితుల భూ సమస్యలు ఎస్సీ, ఎస్టీ కేసు రిలీఫ్ పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్‌ను కలిసిన దళిత నాయకులు మార్కాపురం జిల్లాలో దళితుల భూ సమస్యలు ఎస్సీ ఎస్టీ కేసుల రిలీఫ్ ఫైల్ పరిష్కరించాలని మార్కాపురం జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులను మంగళవారం దళిత నాయకులు నీలం నాగేంద్రం ఆధ్వర్యంలో మరికొందరు దళిత నాయకులు కలసి విజ్ఞప్తి చేశారు. మార్కాపురంలోని జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసరావు నివసిస్తున్న అపార్ట్మెంట్లో కలసి దళితుల భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ఆమోదించిన కోనేరు రంగారావు కమిటీ జీవోలను అమలు చేయవలసి ఉందన్నారు. కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో దళితుల భూములను ఇతరులు ఆక్రమించిన ఘటనలు చాలా ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పట్టాలు ఇచ్చిన భూములలో కూడా ఇతర కులాలవారు ఆక్రమించి అమ్ముకుంటున్నారన్నారు. మార్కాపురం జిల్లాలో ఎక్కువ అటవీ ప్రాంతం అయినప్పటికీ దళితులకు స్మశాన భూములు కూడా లేవన్నారు. కొత్తగా మార్కాపురం జిల్లా ఏర్పాటుతొ భూముల రేట్లు కు వచ్చాయన్నారు. దళితుల భూములు ఆక్రమణలు జరిగిన పోలీస్ స్టేషన్కు వెళ్లి కేసు పెడితే తహసిల్దార్ నుంచి రిపోర్టు వస్తేనే కేసు కడతాము అంటున్నారు. +హామీ చీా1235 ప్రకారం స్మశాన భూములు లేని ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వ భూములైన కేటాయించాలి లేదా మార్కర్ రేటు చెల్లించి చాన భూమిని కొనివ్వాలన్నారు. మార్కాపురం జిల్లాలో దళితుల పట్టా భూములు ఆక్రమణలపై 9/77 యాక్ట్ అమలు చేసి భూములు అమ్ముకున్న ఎస్సీ ఎస్టీలకు తిరిగి భూములు ఇప్పించాలన్నారు. దళితుల భూములు ఆక్రమించుకున్న ఇతరులపై ల్యాండ్ గ్రాఫింగ్ యాక్ట్ తో పాటు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలన్నారు. అలాగే బేస్తవారి పేట పోలీస్ స్టేషన్లో మార్కాపురం జిల్లా ఏర్పాటు రోజే హత్యకు గురైన జయంపు కృష్ణయ్య కేసులో మార్కాపురం డి.ఎస్.పి కోర్టులో షార్ట్ సీటు ఫైల్ చేశారు. కావున బాధిత కుటుంబానికి ఈ ఎస్ టి యానాది కులస్తుని హత్య కేసులో బంధువులకు రిలీఫ్ ఎస్సీ ఎస్టీ మంత్లీ పెన్షన్ తో పాటు ప్రభుత్వ ఉద్యోగం మంజూరుకు రిపోర్టులు తెప్పించాలని మార్కాపురం జెసి పులి శ్రీనివాసకు హత్యకు గురైన జయంబు కృష్ణయ్య సార్ సీట్ కాపీని అందించారు. అలాగే పూర్వపు మార్కాపురం డివిజన్లో ఎస్సీ, ఎస్టీలు హత్యకు గురైన దాడులకు గురైన కలెక్టరేట్ వారికి సంబంధిత తహసిల్దార్లు రిపోర్టులు పంపకుండా అలసత్వం వహించే వారన్నారు. నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు రిలీఫ్ ఇవ్వటానికి తహసిల్దార్లు వెంటనే రిపోర్టులు పంపని తహసీల్దారులపై ఆ ఎస్సీ, ఎస్టీ యాక్ట్ 3(2) 11 విక్నైజేషన్ ఎట్ దా హాండ్స్ ఆఫ్ ఏ పబ్లిక్ సర్వెంట్ ప్రకారం కేసులు నమోదు చేయించాలన్నారు. మార్కాపురం జాయింట్ కలెక్టర్ ను కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, పత్రా బంగారం, వీసీకే పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి నూతలపాటి రాజు, తదితరులు ఉన్నారు.

# అటవీ భూములు ఆక్రమిస్తే చర్యలు




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 10)**

అటవీ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ అన్నారు. మండలంలోని తిమ్మపాలెం గ్రామంలో సర్వే నంబర్ 787లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ అటవీ భూములను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఆక్రమించి కొందరు మరొక వ్యక్తులకు విక్రయిస్తున్నట్లు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు భూములను పరిశీలించామన్నారు. సర్వే నంబర్లు 787, 1439, 1440 లోని ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేయవద్దని కందుకూర్ సబ్ రిజిస్టర్ కు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. రెవిన్యూ రికార్డుల ట్యాంపరింగ్ పై కూడా విచారణ చేపట్టి అట్టి వారి పై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట కావలి సబ్ డివిజన్ అటవీ శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ సురేష్, తదితరులు ఉన్నారు.

# లింగ సమానత్వం పై అవగాహన కార్యక్రమం
## పురుషులకు వంటల పోటీలు




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 10)**

సమాజంలో మహిళా పురుష సమానత్వాన్ని పెంపొందించేందుకు లింగ సమానత్వం పై కనిగిరి పట్టణంలోని పాతూరు అంగన్వాడీ కేంద్రం నందు మంగళవారం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సహకారంతో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, ఐసిడిఎస్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఎన్.జి.ఓ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి మహిళా పురుష సమానత్వం ఎంతో ముఖ్యమని తెలిపారు. మహిళల పట్ల గౌరవ భావం కలిగి ఉండడం, లింగ వివక్షను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే మహిళల హక్కులు, మహిళలపై హింస మరియు వేధింపులను నిరోధించే చట్టాలు, బాల్య వివాహాల నిర్మూలన బాలికల విద్య ప్రాముఖ్యత వంటి అంశాలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ కుటుంబం, విద్యా సంస్థలు, ఉద్యోగ ప్రదేశాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి భద్రత, గౌరవం కల్పించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా పురుష సమానత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో పురుషులకు వంటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పలువురు పురుషులు ఉత్సాహంగా పాల్గొని తమ వంట నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ కనపరిచినవారిని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా గృహ పనుల్లో కూడా మహిళలకు పురుషులు సమానంగా సహకరించాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు పి రజిని, బి మల్లేశ్వరి, ఎం వెంకటరత్నం, మహిళలు, పిల్లల తండ్రులు, యువత, స్థానిక ప్రజలు, గుడ్ హెల్ప్ ప్రతినిధులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### సక్రమంగా పనిచేయడం లేదని వీఆర్వో పై ఆగ్రహం



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 10)**

కందుకూరులోని కోవూరు రోడ్డులో స్వర్ణ వార్డు సచివాలయం 1 ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. మున్సిపల్ కమిషనర్ అనూషతో కలిసి సచివాలయానికి వెళ్ళిన ఎమ్మెల్యే, మూవ్ మెంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సచివాలయం సిబ్బందిపై ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, ఒక్క పని కూడా ముందుకు కదలడం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వీఆర్వో వెంకట్రావు విధులకు సక్రమంగా రావడం లేదని, ప్రతిరోజు ఉదయాన్నే రిజిస్టర్ లో సంతకం పెట్టి బయటకు వెళ్ళిపోతున్నాడని పలువురు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అతని పనితీరు సక్రమంగా లేదన్నారు. ఇటీవల రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే, సరిగా విచారణ చేయకుండానే వాటిని తిరస్కరించాడని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ హిమవంశీకి ఫోన్లో వీఆర్వో వ్యవహారం పై ఫిర్యాదు చేశారు. వీఆర్వోకు మెమో ఇవ్వాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది అందరూ ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, పనులు కోసం వచ్చే వారిని పదేపదే తిప్పుకోకుండా బాధ్యతగా ఉండాలని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఆయన వెంట పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, స్థానిక నాయకులు ఉన్నారు.

# రాజకీయ కక్ష సాధింపులు పెరిగాయి




**(షణ్ముఖ వెలుగు, గోపవరం, మార్చి 10)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైసీపీ నాయకులపై రాజకీయ కక్ష సాధింపు పెరిగిపోయిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక సబ్జైలు లో రిమాండ్లో ఉన్న జడ్పీటీసీ వంకెల పోలిరెడ్డిని ఆయన పరామర్శించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఒక కేసు తర్వాత మరోకేసు నమోదు చేస్తూ పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వేధింపులు కొనసాగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమనన్నారు. బద్వేలు నియోజకవర్గంలో కూడా కూటమి నాయకుల ప్రోత్సాహంతో వైసీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాజకీయంగా మరుగు పరచాలనే ఉద్దేశ్యంతోనే ఇలాంటి చర్యలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా స్వచ్ఛందసంస్థఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేసిన సంస్థ డైరెక్టర్ కె అనిల్ కుమార్




**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 10)**

ఈ ఏడాది మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు హాజరు కాబోతున్న 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని మండలంలోని సుమారు 120 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని స్వచ్ఛందంగా సేవ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కందుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని మీర్జాపేట, నాగేళ్ళముడుపు, తాడివారిపల్లి, ఎస్సీ, బీసీ హాస్టల్ నందు సుమారు 120 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిల్స్, అరైజర్, షాప్నర్, స్కేల్స్, హాల్ టికెట్ పౌచ్లు, మొదలగు పరీక్ష సమగ్రిని సొసైటీ ఫర్, ఎన్విరాన్మెంటల్, విలేజ్, ఆక్టివిటి స్సేవ స్వచ్ఛంద సంస్థ వారు ఉచితంగా పంపిణి చేయడం జరిగిందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు అందరూ ఒత్తిడికి గురి కాకుండా, ప్రశాంతంగా పరీక్షలు రాసి అందరూ వంద శాతం ఉతీర్ణత సాధించాలని సంస్థ డైరెక్టర్ కందుల అనిల్ కుమార్ ఆకాక్షించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కిరణ్ కుమార్, శ్యాంబాబు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్, వార్డెన్లు, ఉపాధ్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శనగలు, కందుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 10)**



చెన్నుపాడు బోగనంపాడు గ్రామాలలో సెనగ కందుల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం



ద్వారా మండలంలోని గ్రామాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కొండపి ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ తెలిపారు. మంగళవారం చెన్నుపాడు, భోగనంపాడు లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏవో వి రాము మాట్లాడుతూ కందులు క్వింటాకు 8 వేల రూపాయలు, సెనగలు క్వింటాకు రు 5875 చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ్రగుంట శ్రీనివాసరావు, పొన్నలూరు పిఎసిఎస్ చైర్ పర్సన్ ఉన్నం కొండలరావు, ముప్పాళ్ళ పిఎసిఎస్ చైర్పర్సన్ మన్నెం రమణయ్య, సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, పిల్లి వెంకట్ నారాయణరెడ్డి, పల్లపోతు రమేష్ బాబు, తానికొండ మహేంద్ర, అనుమోలు సుధాకర్, మన్యం మల్లికార్జునరావు, చిడిపోతు శ్రీకాంత్, పిఎసిఎస్ మెంబర్స్ లింగంగుంట బ్రహ్మ పేరయ్య, భూమిరెడ్డి ఎరుకులరెడ్డి, పల్లపోతు వెంకట్రావు, రమణయ్య, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎరిక్షన్ బాబు రూ.10 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం

### హర్షం వ్యక్తం చేసిన ప్రజలు




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మార్చి 10)**

మండలంలోని గుర్రపుశాల గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు రూ.10 లక్షలతో సిమెంట్ రోడ్డుకు పనులను ప్రారంభించారు. గతంలో ఎరిక్షన్ బాబు ఆ ప్రాంతంలో పర్యటించినప్పుడు అక్కడి ప్రాంత ప్రజలకు సిమెంట్ రోడ్డు వేయిస్తానని ఎరిక్షన్ బాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం ఈ రోజు సిమెంట్ రోడ్డు ను వేయించి మాట నిలబెట్టుకున్నారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఎరిక్షన్ బాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోక శివయ్య, పిట్టమల్ల బొర్రయ్య, దూదేకుల జాన్, జింకల గురవయ్య, నడిపి తంగెళ్ల మాజీ గ్రామ ప్రధాన కార్యదర్శి సింగారపు చెన్నయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా న్యాయసేవా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)
రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల సూచనల ప్రకారం క్యాలెండర్ ఆక్టివిటీస్‌లో భాగంగా మంగళవారం పట్టణంలోని సంతపేటలో గల సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే బాలికల వసతి గృహం నెంబర్ 2ను జిల్లా న్యాయ సేవా కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ సందర్శించారు. అక్కడ బాలికలకు అందుతున్న వసతి, భోజన సదుపాయాల గురించి ఆరా తీశారు. వసతి గృహం యొక్క దస్త్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం యొక్క సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సిహెచ్ సరితా దేవి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి చొరవతో మొదలైన రాకపోకలు

### చుట్టుగుంట వద్ద కల్వర్టుకు తాత్కాలిక రిపేర్లు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 10)
కందుకూరు నుంచి చుట్టుగుంట వెళ్లే రోడ్డులో పల్లెవాగుపై పురాతన కల్వర్టు సోమవారం రాత్రి కుంగిపోయింది. 35 సంవత్సరాల క్రితం నిర్మించిన కల్వర్టు పైపులు పగిలిపోయి గుంత ఏర్పడింది. దీంతో కందుకూరు నుంచి చుట్టుగుంట మీదుగా ఉలవపాడుకు రాకపోకలు నిలిచిపోయాయి. దీని పై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రాకపోకలు కొనసాగే విధంగా కల్వర్టుకు ఏర్పడ్డ గుంత పూడ్చాలని మున్సిపల్ కమిషనర్ అనూషను ఆదేశించారు. దీంతో అధికారులు మట్టితో తాత్కాలికంగా మరమ్మత్తులు చేశారు. కల్వర్టును పూర్తిగా మట్టితో పూడ్చడంతో రాకపోకలు మళ్లీ మొదలయ్యాయి. ఎమ్మెల్యే స్పందించిన తీరు పట్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

## సాయిబాబా సెంట్రల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మంగళవారం ఒంగోలు నగరం సమీపంలో ఉన్నటువంటి సాయిబాబా సెంట్రల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని, అక్కడ జరుగుతున్న దోపిడిని ఆపాలని జిల్లా విద్యాధికారి సివి రేణుకకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు విభాగ్ కన్వీనర్ వినయ్ మాట్లాడుతూ ఏదైతే సాయిబాబా సెంటర్ స్కూల్‌లో విచ్చలవిడిగా పుస్తకాలను, యూనిఫామ్‌లను అమ్ముతున్నారన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని, అదే విధంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల దగ్గర నుండి అవాంఛనీయ సంఘటనలు జరిగితే వాటి భర్తీ నిమిత్తం ముందస్తుగా ఇన్‌స్టంట్ ఫండ్ పేరుతో రూ.5,000లను వసూలు చేయడాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పూర్తిగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గురునాథ్, జిల్లా సంఘటన కార్యదర్శి జితేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేంద్ర, నాగచరణ్, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పివి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 10)
గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో భాగంగా క్యాన్సర్‌కు కారణమయ్యే హెచ్‌పివి వైరస్ వ్యాక్సిన్‌ను బాలికలకు వేసే కార్యక్రమాన్ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డులో గల, జనార్ధన కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానం, ఆహారపు అలవాట్లు కారణంగా క్యాన్సర్ బారిన పడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోందన్నారు. చిన్నపిల్లలకు కూడా మహమ్మారి సోకుతోందని, ప్రపంచవ్యాప్తంగా దీని పై ఆందోళన పెరుగుతోందన్నారు. ప్రధానమంత్రి మోడీ క్యాన్సర్ నిర్మూలన కోసం అనేక చర్యలు చేపట్టారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో 15 సంవత్సరాల లోపు బాలికలకు ఈ వ్యాక్సిన్ ను ఉచితంగా వేస్తున్నారని, ప్రతి ఒక్కరూ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరావు కోరారు. మున్సిపల్ కమిషనర్ అనూష మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా, భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. వ్యాక్సిన్ విషయంలో ఎలాంటి అపోహలకు లోను కావద్దని సూచించారు. ఆరోగ్య కేంద్రం వైద్యురాలు స్టెల్లా కారుణ్య మాట్లాడుతూ ప్రస్తుతం మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా 70 శాతం కేసులను అరికట్టవచ్చని తెలిపారు. ముందుగా ఆరోగ్య కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరావుకి స్థానిక వైద్య సిబ్బంది, వార్డు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్టెల్లా కారుణ్య, బ్యూలా గ్రేస్, పద్మావతి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, పార్టీ నాయకులు పువ్వాడి కోటయ్య, గడ్డం మాలకొండయ్య, కూనం నరేంద్ర, తూమాటి బ్రహ్మయ్య, గుర్రం మధు, ముచ్చు వేణు, పొడపాటి మాధవ, పువ్వాడి మురళి, యర్రా ముసలయ్య, ముప్పవరపు వేణు, భవనాసి వెంకటేశ్వర్లు, గుమ్మా శివ, మురారిశెట్టి సుధీర్, షేక్ కాలేషా ధనేకుల ప్రసాద్, ముచ్చు రామకోటయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఎంపి మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)
ఢిల్లీ లో పార్లమెంట్ హాల్ లో మంగళవారం జరిగిన గృహ మరియు పట్టణవ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.





## కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంది

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)
కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. ది పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఒంగోలు నియోజకవర్గ పరిధిలో 7,974 ఎకరాల్లో శనగ పంటను సాగు చేసినట్లు తెలిపారు. కింటాకు రూ.5,870 మద్దతు ధరను ప్రభుత్వం కల్పించిందన్నారు. గతం కంటే ఎక్కువగా శనగ రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించిందని స్పష్టం చేశారు. దళారి వ్యవస్థను నమ్మి రైతులు మోసపోవద్దు అని అన్నారు.

ఒంగోలు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల్లో శనగల కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జేడీ శ్రీనివాసరావు, ఒంగోలు ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, ఉడా చైర్మన్ షేక్ రియాజ్, మండవ జయంతి బాబు, ఏఎంసీ డైరెక్టర్ వీరభద్రరావు, మేనేజింగ్ డైరెక్టర్ నర్రా సురేంద్రబాబు, రైతులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక క్షేత్రంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని తీర్చిదిద్దుతాం

### - ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు - గిరిప్రదక్షిణ రోడ్డు పనులను పరిశీలించిన చీఫ్ విప్

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 10)
వినుకొండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంగా, ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కొండ చుట్టూ జరుగుతున్న గిరి ప్రతిక్షణ రోడ్డు పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్వయంగా ప్రోక్లైనర్ యంత్రాన్ని స్వయంగా ఆయన నడిపి రోడ్డు నిర్మాణ పనుల వివరాలను కూలంకషంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మాట్లాడుతూ త్రేతా యుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రుల వారు కొండపై శివలింగాన్ని ప్రతిష్టించారని అందుకే శ్రీ రామలింగేశ్వర స్వామిగా ప్రసిద్ధిగాంచడం జరిగిందన్నారు. సీత జాడ విన్న కొండగా ఎంతో చారిత్రాత్మక చరిత్ర కలిగిన వినుకొండ కొండను ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధి గాంచుతోందని అన్నారు. కొండపై శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణం, ఘాట్ రోడ్, గిరి ప్రదర్శన రోడ్డు నిర్మాణాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తమ హయాంలో నిర్మాణానికి నోచుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వినుకొండ ప్రజల ఆకాంక్ష మేరకు కొండచెట్టు 1.50 కోట్లతో తారు రోడ్డు వేయటం జరుగుతుందని, రెండు వైపులా మరో 20 అడుగులు గ్రావెల్ మట్టి రోడ్డు కూడా వేయడం జరుగుతుందన్నారు. అలాగే ఘాట్ రోడ్డు నిర్మాణానికి 12.50 కోట్లు అవసరమని ఇంజనీర్ అధికారులు నివేదించడం జరిగిందని, సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా నిధులు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలో ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే తొలితగతిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం నిర్మాణం పూర్తవుతుందని వివరించారు. వినుకొండ పట్టణానికి శాశ్వత త్రాగునీటి పథకం ద్వారా రూ.240 కోట్లు నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేశాయని, ఇప్పటికే 30 కోట్లతో పైపులైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, మిగిలిన పనులకు ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ పూర్తి చేసిందని, త్వరలో పనులు ప్రారంభమై వినకొండకు శాశ్వత త్రాగునీటి పథకం పూర్తి అవుతుందని తెలిపారు. అవసరమైనచోట ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలు చేపడుతున్నారని, పట్టణానికి ప్రతిరోజు త్రాగునీటి సరఫరా అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాల పై ఆటో డ్రైవర్లకు అవగాహన

˝గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్
గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించినా, విక్రయించిన, రవాణా చేసినా కఠిన చర్యలు
జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)
మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో గంజాయి వంటి మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే అనర్ధాలు, దుష్పరిణామాలు, ఎదుర్కోవాల్సిన చట్టపరమైన చర్యలు, శిక్షలు పై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వలన ప్రజల ఆరోగ్యానికి కలిగే నష్టాలను గురించి, యువత మత్తుకు బానిసవ్వడం వలన భవిష్యత్తులో ఏవిధంగా వారి జీవితాలు పాడవుతాయో కూడా వివరించటం జరిగింది. గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా సమాజానికి పెద్ద ప్రమాదమని తెలిపారు. యువతను మత్తు పదార్ధాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఈ దిశగా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల బారిన పడకుండా ఆరోగ్యకరమైన జీవనం గడపాలని "డ్రగ్స్ వద్దు బ్రో" అనే సందేశాన్ని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. మత్తు పదార్థాల నిర్మూలన ద్వారా ఆరోగ్యవంతమైన, నేరరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, నిల్వ చేసే లేదా వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎఆర్ డీఎస్పీ కె శ్రీనివాసరావు, ఒంగోలు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జగదీష్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఆర్ఐ రమణారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ కోటయ్య, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్విస్ కళాశాలలో 12న యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన ఏకేయూ ఉపకులపతి డివిఆర్ మూర్తి

మైభారత్ సహకారంతో నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)
ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో 12న వికసిత భారత్ యూత్ పార్లమెంట్ ను నిర్వహిస్తున్నట్లు క్విస్ విద్యాసంస్థల అధనేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మై భారత్, క్విస్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాల్‌లో జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. "50 సంవత్సరాల అత్యవసర పరిస్థితి: భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు" అనే అంశంపై యూత్ పార్లమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు దానికి సంబంధించిన పోస్టర్ ను ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి డి.వి.ఆర్ మూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇది చక్కటి అవకాశం అని ఆయన అన్నారు. ఇటువంటి ప్రజాస్వామ్య చర్చల్లో యువత భాగస్వామ్యం ఉండాలని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, బాధ్యతలను అర్థం చేసుకునేందుకు పార్లమెంటరీ తరహా వ్యవహారాలు, చర్చల్లో పాల్గొనడం కూడా ఎంతో ముఖ్యం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటువంటి వేదికలు విద్యార్థులకు పార్లమెంటరీ విధానాలు, పాలన, భారతదేశంలోని ప్రజాస్వామ్య సంస్థల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి సహాయపడతాయని అన్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించే ఈ పోటీల్లోప్రతిభ కనబరిచే 10 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వ్యవస్థాపక రిజిస్ట్రార్ బి హరి బాబు, మై భారత్ జిల్లా యువజన అధికారి ఎ మహేందర్‌రెడ్డి, క్విస్ కళాశాల ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, స్టూడెంట్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ వాసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి ఏజీపీగా పాశం పిచ్చయ్యకు బీసీ సంక్షేమ సంఘం ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 10)
కనిగిరి సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నూతనంగా నియమితులైన సీనియర్ న్యాయవాది పాశం పిచ్చయ్య ఇటీవల తన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. బాధ్యతలు చేపట్టిన పిచ్చయ్య ని బీసీ సంఘం నాయకులు శాలువాతో కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు, వెనుకబడిన వర్గాలకు న్యాయపరమైన సహాయం అందించడంలో ఆయన ముందుంటారని ఈ సందర్భంగా సంఘం నేతలు ఆకాంక్షించారు. తన నియామకానికి సహకరించిన వారికి, తనను సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం సభ్యులకు పాశం పిచ్చయ్య కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతాయుతంగా పనిచేసి కోర్టు ప్రతిష్టను కాపాడతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు దేవరాజు గట్టు శివకాశయ్య, నియోజకవర్గం అధ్యక్షులు ఎస్‌కె నాయబ్ రసూల్, ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, కోశాధికారి పట్నం నరసింహం, ప్రముఖ న్యాయవాది పాశం పిచ్చయ్య, ద్రోణాదుల చెంచులు, నాయి బ్రాహ్మణ నాయకుడు చెరుకూరి చిన కాశయ్య, దేపూరి వెంకటేశ్వర్లు, బొప్పరాజు సుబ్బారావు, కండ్లకుంట గురు ప్రసాద్, టిడిపి మాజీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు, సర్పంచ్ దశరథ, రిటైర్డ్ టీచర్ శేషయ్య, టిడిపి నాయకులు గోన ప్రతాప్, మాచర్ల సుబ్బయ్య, పండు, డ్రైవర్ కలవకూరి వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి కొండయ్య, రావినూతల కోటయ్య, గోన ప్రేమ్ కుమార్, గోన భరణ బాస్, తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షా కేంద్రాల పరిశీలన

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 10)
పదవ తరగతి పరీక్షలకు సంబంధించి పొన్నలూరు మండలంలోని పొన్నలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఇప్పగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను రెండు పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొన్నలూరు సెంటర్ నందు మండలంలోని పొన్నలూరు, చెన్నిపాడు, ముండ్లమూరి వారి పాలెం, చెరువుకొమ్ముపాలెం ముప్పాళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొన్నలూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మరియు రెండు ప్రైవేటు పాఠశాలలకు చెందిన 246 మంది విద్యార్థులు మరియు విప్పగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్ నందు ఇప్పగుంట మరియు కేజీబీవీ బాలికల విద్యాసంస్థల నుండి 94 మంది విద్యార్థులు మొత్తం 340 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. ఈరోజు ఈ సెంటర్లకు సంబంధించి చీఫ్ మరియు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు మరియు మండల విద్యాశాఖ అధికారులు పరీక్షా కేంద్రాలను పరిశీలించడం జరిగింది. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన బల్లలు, మంచినీటివసతులు టాయిలెట్లు మరియు తరగతి గదులను పరిశీలించి తగిన వసతి ఏర్పాట్లను చేయడం జరిగిందని పొన్నలూరు మండల విద్యాశాఖ అధికారి రవిచంద్రబాబు మరియు సుబ్బరామయ్యలు తెలియజేశారు. పరీక్షా కేంద్రాల తనిఖీలో రెండు సెంటర్ల చీఫ్ సూపర్డెంట్లు ఎల్ అనురాధ మరియు ఆర్కొట్ల శ్రీనివాసులు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు వై వెంకటేశ్వరరావు శ్యాం సుధాకర్ లు పాల్గొన్నారు. మండలంలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ పోలీస్ బందోబస్తు, వైద్య సౌకర్యాలు ఏర్పాటు కొరకు రిక్వెస్ట్ లెటర్లు ఇవ్వడం జరిగిందని వారు తెలియజేశారు.

# ఆటోలో మర్చిపోయిన 30 సవర్ల బంగారం పోలీసులకు అప్పగింత

నిజాయితీ చాటుకున్న
ఆటో డ్రైవర్ నాగేశ్వరరావుకు అభినందనలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)
మంగళవారం ఉదయం ఒక ఆటోలో ప్రయాణికులు 30 సవర్ల బంగారాన్ని మరిచిపోయి వెళ్ళారు. దీంతో వాటిని గమనించిన ఆటో డ్రైవర్ నాగేశ్వరరావు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి సీఐ నాగరాజుకి అందించటంతో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు నాగేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. ఒంగోలుకు చెందిన ఖలీల్ రూ.10 లక్షల విలువ చేసే బంగారం వారి ఆటోలో మర్చిపోయి వెళ్లడంతో ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ వారికి అందజేశారని, వారిని కూడా అభినందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జగదీష్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాసరావు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఏఆర్డిఎస్పి శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.


# అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పరిశుభ్రత వారోత్సవాలు






(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, మార్చి 10)
అంగన్వాడి పరిశుభ్రత వారోత్సవాలలో భాగంగా మార్చి 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు పరిశుభ్రత వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తల్లులతో ఇంటింటి పరిశుభ్రత పై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని చిమట సచివాలయం పరిధిలోని అంగనవాడి కార్యకర్తలు తెలిపారు. మంగళవారం మండలంలోని చిమట అంగన్వాడి కేంద్రాల కార్యకర్తల ఆధ్వర్యంలో వారోత్సవాల కార్యక్రమం, బాల్య వివాహాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు, తల్లులకు ఇంటింటి పరిశుభ్రతపై మరుగుదొడ్లు, చేతులు కడిగే ప్రదేశాల శుభ్రత గురించి పిల్లలకు చేతులు కడుక్కునే సరైన పద్ధతులపై ప్రదర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కె స్వాతి, రాధ జ్యోతి, లక్ష్మి కుమారి, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కందుల మాజీ ఎమ్మెల్యేలు అన్నా, జంకె, కెపి







**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 10)**

మండలంలోని బి చెర్లోపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అకుముళ్ళ శ్రీనివాస్‌రెడ్డి తండ్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అకుముళ్ళ యోగిరెడ్డి ఆదివారం మార్కాపురం పట్టణంలోని ఓబుల్‌రెడ్డి హాస్పిటల్‌లో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఆయన తండ్రి నారాయణరెడ్డిలు యోగిరెడ్డి భౌతికఖాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితో పాటు మాజీ ఎమ్మెల్యేలు అన్నా వెంకట రాంబాబు, జంకె వెంకటరెడ్డి, కెపి కొండారెడ్డి, వైపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, వైపాలెం సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ మన్నె రవీంద్రలు కూడా యోగిరెడ్డి భౌతిక ఖాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

## దివ్యాంగుల సమాఖ్య సమావేశం



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 10)**

దివ్యాంగులు సమాజంలో గౌరవంగా జీవించడానికి, ఆర్థిక స్వాలంబన సాధించాలని ఏపిఏమ్ సుబ్బారావు అన్నారు. మంగళవారం మండలంలోని వెలుగు కార్యాలయంలో ఏపీఎం సుబ్బారావు అధ్యక్షతన మండలం దివ్యాంగుల సమాఖ్య సమావేశం నిర్వహించారు. మండలంలో 25మంది గ్రూప్ లీడర్లు హాజరైన సమావేశంలో రుణ అర్హత గల గ్రూపులకు రుణాలు అందజేసినట్లు ఏపిఎమ్ తెలిపారు. ఇ సందర్భంగా ఎపిఎమ్ మాట్లాడుతూ మండలం మరియు నియోజకవర్గంలో ఎవరికైనా చేతులు లేకుండా మోచేతి నుంచి కింద ఉన్నటువంటి దీవ్యంగులకు నాలుగు లక్షల వరకు విలువైన చేతి పరికరాలు ఇప్పించటానికి మండల దివ్యంగుల సమాఖ్య కృషి చేస్తూందని అర్హత గల దివ్యంగులు ఆధార్ కార్డు, ఫోటో, ఫోన్ నెంబర్ తో దివ్యంగుల సమాఖ్య సభ్యులు లేద వెలుగు సిబ్బందిని సంప్రదించలని కోరారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, సమాఖ్య సభ్యులు వేణు, హనుమంతరావు, చిట్టిబాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి వాణిశ్రీ



**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, మార్చి 10)**

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం మార్కాపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వాణిశ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్పిటల్‌లో ఉండే వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా సూచించారు. హాస్పిటల్లో ఉండే రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో ఉండి వైద్య సేవలు అందించే వారికి హెచ్‌పీవీ వ్యాక్సిన్ పై అవగాహన కల్పించారు. అలాగే 11వ తేదీ నుంచి ప్రారంభమయ్యే హెచ్‌పివి వ్యాక్సిన్ 14 నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు వేయవలసిందిగా సూచించారు. యమ్ఎల్‌హెచ్‌పిలు వారికి కేటాయించిన గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని, అలాగే వడదెబ్బ తగలకుండా ఉండే విధంగా తగు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి గొట్టిపాటి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

### ఏప్రిల్ 16లోపు విద్యార్థులందరికీ ఉచిత సైకిళ్లు అందజేత
### భగీరథ కెమికల్స్ సహకారంతో పాఠశాలల్లో రక్షిత తాగునీటి ప్లాంట్లులి
### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్










**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 10)**

అద్దంకి నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతోంది. మంగళవారం కొరిశపాడు మండలంలోని పమిడిపాడు, దైవాలరావూరు ఉన్నత పాఠశాలలకు చెందిన 271 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా పమిడిపాడు ఉన్నత పాఠశాలలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే భగీరథ కెమికల్స్ సహకారంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో తాగునీటి ప్లాంట్‌ను రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. అదే గ్రామంలో 16 మంది చిరువ్యాపారులకు తోపుడు బళ్లను పంపిణీ చేశారు. పమిడిపాడులో సుమారు రూ.3 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తూ మంత్రి మాట్లాడుతూ, దాతల సహకారంతో అందిస్తున్న ఈ సైకిళు విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు సైకిళ్లపై సంతోషం వ్యక్తం చేయగా, ఏప్రిల్ 16 నాటికి నియోజకవర్గంలోని అన్ని అర్హులైన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. అందుకే "తల్లికి వందనం" పథకం ద్వారా అర్హులైన ప్రతి విద్యార్థికి రూ.15,000 అందిస్తున్నామని తెలిపారు. యూనిఫాం, పుస్తకాలు, షూస్ కూడా అందజేస్తున్నామని చెప్పారు. తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి**

పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. గతంలో పది మంది ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట మూడు లేదా నాలుగు మంది మాత్రమే ఉండే పరిస్థితి ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 16,300కు పైగా టీచర్ పోస్టులను భర్తీ చేశామని చెప్పారు. తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను చదివిస్తున్నారని, విద్యార్థులు ఆ విషయం గుర్తుంచుకొని శ్రద్ధగా చదవాలని సూచించారు. పదో తరగతి విద్యార్థుల కోసం సాయంత్రం ప్రత్యేక ట్యూషన్ తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో విద్యా వ్యవస్థ దెబ్బతిన్నదని మంత్రి విమర్శించారు. నాడునేడు పేరుతో అప్పటి నాయకులు ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు సమానంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలల్లో భగీరథ ఇండస్ట్రీస్ సహకారంతో రక్షిత తాగునీటి ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మర్చి 15న ఉల్లాస్ అక్షరాంధ్ర పరీక్ష



**(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, మార్చి 10)**

బాపట్ల జిల్లా ఇంకోల్లు మండలంలో ఉల్లాస్ కార్యక్రమం కింద నమోదైన నిరక్షరాస్యులైన వయోజనులకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్ ను మర్చి 15న నిర్వహించనున్నట్లు ఎపిఎమ్ అనురాధ తెలిపారు. మంగళవారం మండలంలోని వెలుగు కార్యక్రమంలో నిర్వహించిన సమవేశంలో మండల అధికారులు, ఆర్డర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుంచి కొణిదల మనోరంజన్ హజరై సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, వెలుగు వివోఏలు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు , వాలంటీర్లు టీచర్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొణిదల మనోరంజన్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద అక్షరాస్యత శిక్షణ పూర్తిచేసిన వారికి సార్వత్రిక విద్యాలయ సంస్థ, జాతీయ అక్షరాస్యత మిషన్ సావిత్రి వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్‌ను అంగన్వాడీ సెంటర్‌లో గాని, కమ్యూనిటీ సెంటర్లు, స్థానిక పాఠశాలల్లో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ మధ్యలో ఏ 3 గంటలైన అభ్యర్థులు పరీక్షలు వ్రాయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, వాలంటీర్లు, టీచర్లు పాల్గొన్నారు.

## బద్వేల్ మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్‌గా ఆర్డీఓ చంద్రమోహన్ నియామకం



**(షణ్ముఖ వెలుగు, గోపవరం, మార్చి 10)**

ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్.284 ప్రకారం బద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్‌ను బద్వేల్ పురపాలక సంఘానికి స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

## నివాళులర్పించిన బీసీ సంక్షేమ సంఘం

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 10)**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం మంగళవారం కనిగిరి పట్టణంలోని ఏబి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యంత ఘనంగా నిర్వహించబడింది. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్య కోసం పడిన శ్రమను, ఆమె ఎదుర్కొన్న సవాళ్లను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని నాయకులు పేర్కొన్నారు. అణగారిన వర్గాల కోసం, మహిళల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. స్త్రీ విద్యా వికాసానికి పునాదులు వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు దేవరాజు గట్టు శివకాశయ్య, నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే నాయబ్ రసూల్ ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, కోశాధికారి పట్నం నరసింహం, ప్రముఖ న్యాయవాది పాశం పిచ్చయ్య, ద్రోణాదుల చెంచులు, నాయి బ్రాహ్మణ నాయకుడు చెరుకూరి చిన కాశయ్య, దేపూరి వెంకటేశ్వర్లు, బొప్పరాజు సుబ్బారావు, కంఢ్లకుంట గురు ప్రసాద్, టిడిపి మాజీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు, సర్పంచ్ దశరథ, రిటైర్డ్ టీచర్ శేషయ్య, టిడిపి నాయకులు గోన ప్రతాప్, మాచర్ల సుబ్బయ్య, పండు, డ్రైవర్ కలవకూరి వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి కొండయ్య, రావినూతల కోటయ్య, గోన ప్రేమ్ కుమార్, గోన భరణ బాస్, తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా నిలుపుతా

# ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

రూ.45 కోట్లతో జోరుగా సీసీ రోడ్ల నిర్మాణం
ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతా
కోనంకి, వలపర్లలో సీసీ రోడ్ల నిర్మాణాలు పరిశీలన
నిరంతర పర్యవేక్షణతో అభివృద్ధి పనులు
వలపర్ల ప్రసన్నాంజనేయ (కోతి) తిరునాళ్ళలో ఎమ్మెల్యే పూజలు
పెద్దగంజాంలో భావనారాయణ స్వామి పట్టాభిషేకంలో ఎమ్మెల్యే ఏలూరి
బిఎస్ఎఫ్ జవాన్ కుటుంబ సభ్యులకు పరామర్శ
పలుకుటుంబాలకు ఎమ్మెల్యే ఏలూరి ఆత్మీయ పరామర్శ









**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మార్చి 10)**
ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రానికే ఆదర్శంగా తెలుపుతానని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మంగళవారం మార్టూరు చిన్నగంజాం మండలాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. సుమారు 50 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న రోడ్లను ఎమ్మెల్యే ఏలూరి ఈ సందర్భంగా పరిశీలించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సుమారు రూ.45 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేని నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. కోనంకి, వలపర్ల గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు, ఇల్లు నిర్మించేలా చర్యలు చేపడతామన్నారు.

**కోనంకిలో సీసీ రోడ్ల పనుల పరిశీలన...**
కోనంకి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామ నాయకులతో ముచ్చటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత గ్రామంలోని ఉప్పలపాటి వెంకటేశ్వరరావు (మునసుబు)ను పలకరించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి విచారించారు.



అనంతరం వందేళ్ల చరిత్ర కలిగిన పోలేరమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోనంకి - వలపర్ల రహదారి పరిశీలన
రూ.4.20 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న కోనంకి-వలపర్ల రహదారి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

**వలపర్లలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ...**
వలపర్ల గ్రామంలో రూ.2.35 కోటతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా సిసి రోడ్ల నిర్మాణాన్నీ ప్రత్యేక శ్రద్ధతో పరిరక్షణ చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

**ప్రసన్నాంజనేయ స్వామి 50వ వార్షికోత్సవంలో....**
వలపర్లలో నిర్వహించిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ 50వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

**పట్టాభిషేక మహోత్సవంలో సాంబన్న....**
పెద్దగంజాం భావనారాయణ స్వామి పట్టాభిషేక మహోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 120 ఏళ్లు చరిత్ర కలిగిన భావనారాయణ స్వామి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ఆలయ పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని త్వరలో అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆలయ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని పేర్కొన్నారు. అనేక ఏళ్ల చరిత్ర కలిగిన ఈ దేవాలయాన్ని సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆ దేవదేవుడు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

**ఆత్మీయ పరామర్శ....**
తుఫాన్ పంచాయతీకి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ భావనారాయణరెడ్డి నిర్వహణలో మృతి చెందిన చాలా బాధాకరమన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఏలూరి పరామర్శించారు. ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాజు బంగారు పాలెం, చిన్నగంజాం గ్రామానికి చెందిన గాలి వెంకటేశ్వర రెడ్డి, కే ప్రభాకర్, మీనా కుమారి, వలివేటి వరలక్ష్మి, టి లక్ష్మి, మారు బోయిన శ్రీనివాస్ రెడ్డి కుటుంబాలను పరామర్శించారు. వేటపాలెం కు చెందిన ఇంకొల్లు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన గలబా వీర్రాజు పార్థివదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఏలూరి ప్రమర్శించారు.

## శక్తి యాప్‌తో మహిళలకు అత్యవసర సమయంలో తక్షణ సహాయం




**(షణ్ముఖ వెలుగు, చీరాల, మార్చి 10)**
బాపట్ల జిల్లా చీరాల ఒకటో పట్టణ పరిధిలోని హరిప్రసాద్ నగర్ నర్సింగ్ కాలేజీ నందు మంగళవారం విద్యార్థిని విద్యార్థుల కోసం చీరాల ఒకటో పట్టణ సిఐ సుబ్బారావు ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్ఐ ఏ హరిబాబు, కానిస్టేబుల్ కే సుబ్బారావు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు వెంకటేశ్వర్‌రెడ్డి, హరిబాబు లు శక్తి యాప్ గురించి వివరిస్తూ ఈ యొక్క శక్తి యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే ఎవరైనా ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యొక్క యాప్ ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏస్ఐలు వెంకటేశ్వర్‌రెడ్డి, హరిబాబు, పిసి కే సుబ్బారావు, హరి ప్రసాద్ నగర్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ దివ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

## నేటి మహిళలకు ఆదర్శం సావిత్రి బాయి జీవితం




**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 10)**
మండలంలోని స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం సావిత్రి బాయి పూలే 129వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్ర పటానికి గ్రంథపాలకుడు జి రామాంజి నాయక్ ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సామాజిక ఉద్యమ కారిణి, భారత తొలి ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆమె ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి భర్తతో 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారని కొనియాడారు.

## రబీ పంట నమోదు జాబితాల ప్రదర్శన





**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 10)**
మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో రబీ సీజన్లో పంటలు సాగుచేసిన రైతులతో గ్రామ సభలు నిర్వహించి, పంట నమోదు తుది జాబితాను రైతులకు చదివి వినిపించడం జరుగుతుందని, అనంతరం సామాజిక తనిఖీ కోసం ఈ నెల 14వ తేదీ వరకు జాబితాలు ప్రదర్శించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్న రైతులు వారి అభ్యర్థనలను గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేసినట్లయితే పరిశీలించి మార్పులు చేయటం జరుగుతుందని తెలిపారు. తిమ్మారెడ్డిపల్లి రైతు సేవ కేంద్రంలో నిర్వహించిన ఈ గ్రామ సభలలో పాల్గొన్న ముప్పాళ్ళపాడు పిఏసిఎస్ చైర్మన్ కుందూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని సీతారామపురం గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం ఒక క్వింటా కందులను ఎనిమిది వేల రూపాయల చొప్పున కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకొని లబ్ధి పొందాలని రైతులకు సూచించారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

### ఆర్యవైశ్య వర్తక సంఘ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మాజీ అధ్యక్షులు కే వి సుబ్బారావు

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 10)**
ఆర్యవైశ్యుల వ్యాపారం అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించి వారి ఎదుగుదలకు కృషి చేయాలని ఆర్యవైశ్య వర్తక సంఘ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మాజీ అధ్యక్షులు కే వి సుబ్బారావు, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, పిఎన్ఆర్ ఫౌండేషన్ అండ్ బిల్డర్ పెసల నాగరాజ అన్నారు. సోమవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణంలో ఏర్పాటు చేసిన శ్రీ సుకన్య ఎలక్ట్రికల్ టూ వీలర్ షోరూం ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు కే వీ సుబ్బారావు వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పిఎన్ఆర్ ఫౌండేషన్ అండ్ బిల్డర్స్ ప్రసన్న నాగరాజా, ఆపోపా సెక్రెటరీ సివి నాగేశ్వరరావు, లెక్చరర్ చప్పరపు సుబ్బారావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అయ్యప్ప రమణయ్య, పబ్బతి సత్యనారాయణ వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ పోలిశెట్టి నాగరాజ వైభవ్ ప్రసాద్, సగల రాధాకృష్ణమూర్తి, దిండుకుర్తి సుబ్బరాయుడు, సరాబు నరసింహులు, మెంటా ప్రసాద్, పరిటాల వెంకటసుబ్బయ్య, మునగా చలమయ్య, పద్మనాభయ్య, బచ్చు సురేష్ బాబు, చాటకొండు వెంకటసుబ్బయ్య, చెవుల కృష్ణమూర్తి, సముద్రాల పుల్లయ్య, గ్రంధి నాగార్జున, భూపాలం రాఘవేంద్రరావుతో పాటు ప్రారంభోత్సవంలో పాల్గొన్న పలువురికి



కొప్పరపు శ్రీనివాసులు సాదరంగా ఆహ్వానం పలికి ప్రత్యేక చందన తాంబూలాలను వారు చేతుల మీదుగా పలువురికి అందజేశారు. అలాగే ముఖ్య అతిథులుగా హాజరైన పలువురికి శాలువాలతో సన్మానించడం జరిగింది. ముందుగా షోరూం ప్రాంగణంలో మహాలక్ష్మి దేవి అమ్మవారి ఆలయం వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి పలువురిని ఆశీర్వదించారు. వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన యోగివేమన యూనివర్సిటీ ఈసీ మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, కేవీ సుబ్బారావు, ఆపోప సెక్రటరీ సివి నాగేశ్వరరావుతో పాటు పలువురు మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో బద్వేల్ పట్టణంలో మొదటి సారిగా ఏర్పాటు చేసిన శ్రీ సుకన్య 2 వీలర్ ఎలక్ట్రికల్ బైక్స్ షోరూం సంవత్సరం కాలం పరిధిలోని ఈ ప్రాంతంలో అనేకమంది ఈ వాహనాలు కొనుగోలు చేయడం వలన పొల్యూషన్ శాతం తగ్గడంతో రోజురోజుకు వారి వ్యాపారం అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో కూడా వారి వ్యాపారం అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, వ్యాపారస్తులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





